మరోసారి ఆశీర్వదించండి..

గ్రామాల్లో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే ఆనంద్

మరింత అభివృద్ధి చేస్తా



ఎన్నికల ప్రచారంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఆనంద్

మర్పల్లి, నవంబర్ 11: తండాలను మనమే పాలించుకునే పాలన సౌలభ్యం కల్పించిన సీఎం కేసీఆర్‌ను మరోసారి ముఖ్యమంత్రిగా ఎన్నుకుందామని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, వికారాబాద్ ఎమ్మెల్యే అభ్యర్థి మెతుకు ఆనంద్ అన్నారు. శనివారం మండల పరిధిలోని నర్సాపూర్ తండా, చిన్నతండా, తుమ్మలపల్లి, బిల్కల్, మల్లికార్జునగిరి గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఎన్నికల ప్రచారానికి వచ్చిన ఎమ్మెల్యేకు మహిళలు హారతిచ్చి ఘనంగా స్వాగతం పలికారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తండాలను పంచాయతీలుగా చేసి మన పాలనను మనకు అందించిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. కాంగ్రెస్ పాలనలో కరెంటు కోసం, మంచి నీటి కోసం చాలా ఇబ్బందులు పడేవారిని, ప్రస్తుతం ప్రతి ఇంట్లో నల్లాల ద్వారా నీళ్లు వస్తున్నాయన్నారు. అన్ని వర్గాల ప్రజల సంక్షేమం కోసం బీఆర్ఎస్ మ్యానిఫెస్టోను తీసుకువచ్చినట్లు తెలిపారు. రూ.400లకే సిలిండర్‌ను అందించడం, ఆసరా పింఛన్ల పెంపు, తెల్ల రేషన్ కార్డు ఉండి అర్హులైన వారికి ప్రభుత్వమే బీమా ప్రీమియాన్ని చెల్లించి ఆ కుటుంబానికి కేసీఆర్ బీమాతో దీమాను కల్పించనుందన్నారు. కార్యక్రమంలో సర్పంచుల సంఘం మండల అధ్యక్షుడు శ్రీనివాస్, సర్పంచులు హంసమ్మ మచ్చేందర్, విజయ్, లక్ష్మయ్య, ఎంపీటీసీలు మల్లేశం, ఎసమ్మ నర్సింహులు, జడ్పీటీసీ మధుకర్, వైస్ ఎంపీపీ మోహన్‌రెడ్డి, పీఏసీఎస్ మాజీ చైర్మన్ ప్రభాకర్ గుప్తా, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు శ్రీకాంత్‌రెడ్డి, ఉపాధ్యక్షుడు అశోక్, ప్రమోద్, కర్నేరాజు, రాచిరెడ్డి, రాందాస్‌గౌడ్, శంకర్‌రెడ్డి, మహేందర్, సంజీవ్, సాయి, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

ప్రతిఇంటికీ సంక్షేమ పథకాలు

ఎమ్మెల్యే ఆనంద్ సతీమణి సబిత

వికారాబాద్, నవంబర్ 11 : బీఆర్ఎస్ పార్టీ చేపట్టిన పథకాలు ప్రతి ఒక్క లబ్ధిదారుడికి చేరువయ్యాయని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి ఆనంద్ సతీమణి సబిత అన్నారు. శనివారం వికారాబాద్ పట్టణంలోని రుక్షకాలనీ, అనంతగిరిపల్లి కాలనీలో బీఆర్ఎస్ పార్టీ నాయకులతో కలిసి ఎమ్మెల్యే ఆనంద్‌కు మద్దతుగా గడపగడపకూ తిరుగుతూ కారు గుర్తుకు ఓటు వేయాలని ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆనంద్ సతీమణి సబితా మాట్లాడుతూ వికారాబాద్ ప్రజల చిరకాల కోరిక జిల్లా ఏర్పాటు, బ్రిడ్జి నిర్మాణం, మెడికల్ కళాశాల, తదితర అభివృద్ధి పనులు జరిగాయని వివరించారు. కాంగ్రెస్, బీజేపీలు పెంచిన గ్యాస్ ధరను రూ.400లకే తగ్గిస్తారని వివరించారు. మేనిఫెస్టోలోని అంశాలను ప్రజలకు వివరించారు. ఆమె వెంట ఎంపీపీ చంద్రకళ, కౌన్సిలర్లు కృష్ణ, పుష్పలతారెడ్డి, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

బీఆర్ఎస్‌కు జై భీమ్ మద్దతు

కృతజ్ఞతలు తెలిపిన రోహిత్‌రెడ్డి

తాండూరు, నవంబర్ 11: బీఆర్ఎస్‌తోనే దళితుల అభివృద్ధి సాధ్యమని తాండూరు ఎమ్మెల్యే పి.రోహిత్‌రెడ్డి అన్నారు. శనివారం తాండూరు బీఆర్ఎస్ అభ్యర్థి పంజుగుల రోహిత్‌రెడ్డికి జై భీమ్ ప్రతినిధులు మద్దతు తెలిపారు. ఎన్నికల్లో అత్యధిక మెజార్టీతో గెలిపించుటకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా జై భీమ్ ప్రతినిధులు అంజిలయ్య, శివకుమార్, సాయిప్రసాద్, నరేశ్, ఎల్లప్ప, తమ్మప్ప, శ్రీనివాస్, చిన్నప్ప, పరుశురాం మాట్లాడుతూ రాష్ట్రంలో సీఎం కేసీఆర్ దళితులకు పెద్దపీట వేయడంతో ఎంతో మంది జీవితాల్లో వెలుగు నింపాయన్నారు. తాండూరులో ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి రూ.2 కోట్లతో తాండూరు, యాలాలలో అంబేద్కర్ భవనాలతో పాటు నియోజకవర్గంలోని 133 గ్రామాల్లో అంబేద్కర్ విగ్రహాలను ఏర్పాటు చేసిన ఘనత రోహిత్‌రెడ్డిదేనని తెలిపారు. తాండూరు అభివృద్ధికి కృషి చేసిన రోహిత్‌రెడ్డికి సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నట్లు వెల్లడించారు. ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి మాట్లాడుతూ జై భీమ్ సంఘం మద్దతు పలకడం చాలా సంతోషంగా ఉందన్నారు.

సీఐటీయూ, కేవీపీఎస్ మద్దతు

తాండూరులో రోహిత్‌రెడ్డి చేస్తున్న అభివృద్ధిని చూసి మళ్లీ రోహిత్‌రెడ్డినే గెలిపించాలనే లక్ష్యంతో తాండూరు నియోజకవర్గంలోని సీఐటీయూ, కేవీపీఎస్ నాయకులు బీఆర్ఎస్‌కు మద్దతు తెలిపారు.

కాంగ్రెస్‌తో ఒరిగేదేమీ లేదు

బీఆర్ఎస్ అభ్యర్థి రోహిత్‌రెడ్డి సతీమణి ఆర్తిరెడ్డి

తాండూరు, నవంబర్ 11: కాంగ్రెస్ పాలనలో తాండూరు నియోజకవర్గానికి చేసిందేమీ లేదని, భవిష్యత్తులో ఒరిగేదేమీ లేదని తాండూరు బీఆర్ఎస్ అభ్యర్థి పంజుగుల రోహిత్‌రెడ్డి పేర్కొన్నారు. శనివారం తాండూరు నియోజకవర్గంలో ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి, భార్య ఆర్తిరెడ్డి, తల్లి ప్రమోదిని, తండ్రి విఠల్‌రెడ్డితో పాటు బీఆర్ఎస్ నేతలు, బీసీ సంఘం ప్రతినిధులు విస్తృతంగా ప్రచారం చేశారు. ఇంటింటికీ వెళ్లి బీఆర్ఎస్ సర్కార్ చేసిన అభివృద్ధి, సంక్షేమాలను వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి మాట్లాడుతూ బీఆర్ఎస్ పాలనలో రూ.1672.49 కోట్లతో అభివృద్ధి, రూ.1648.12 కోట్లతో సంక్షేమ పథకాలు కల్పించామన్నారు. ఆర్తిరెడ్డి మాట్లాడుతూ తాండూరు మరింత అభివృద్ధి జరగాలంటే ప్రతి ఒక్కరూ ఆలోచన చేసి కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు. ప్రచార కార్యక్రమంలో బీఆర్ఎస్ నేతలు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

రోహిత్‌రెడ్డిని గెలిపించాలని ఇంటింటి ప్రచారం చేస్తున్న ఆర్తిరెడ్డి

భారీ మెజారిటీతో రోహిత్‌రెడ్డి గెలుపు ఖాయం

పెద్దేముల్, నవంబర్ 11 : తాండూరు నియోజకవర్గంలో ఎమ్మెల్యేగా రోహిత్ రెడ్డి భారీ మెజారిటీతో గెలువబోతున్నారని బీఆర్ఎస్ పెద్దేముల్ మండల అధ్యక్షుడు కోహిర్ శ్రీనివాస్ అన్నారు. శనివారం మండల కేంద్రంలో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ నర్సింహులు, ఇతర నాయకులు, కార్యకర్తలతో కలిసి ఇంటింటికీ ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించి రోహిత్‌రెడ్డికి మద్దతుగా ఓటును అభ్యర్థించారు. ఇంటింటికీ బీఆర్ఎస్ పార్టీ ఎన్నికల మ్యానిఫెస్టో, ప్రభుత్వం ప్రవేశపెట్టి అమలు చేసిన సంక్షేమ, అభివృద్ధి పథకాలను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా కోహిర్ శ్రీనివాస్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ నాయకుల మాటలు నమ్మి కాంగ్రెస్‌కు ఓటు వేస్తే బ్రతుకులు చీకటిమయం అవుతాయని ప్రజలకు సూచించారు. ఆయన వెంట పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ డీవై నర్సింహులు, నాయకులు కిషన్‌రావు, ఉపేందర్, మహమ్మద్ శుబ్లి, సత్తార్‌ఖాన్, రంగయ్య, మామిళ్ల వెంకట్, మెహరాజ్ పటేల్, ఎండీ.నయీం, కుమ్మరి విఠల్, శ్రీనివాస్, ఎర్ర రవీందర్, డీవై ప్రసాద్, పి.వెంకట్, బెస్త వెంకట్, వెంకటయ్య, శ్రీను, సిహెచ్.వెంకటేశ్, ఎల్లప్ప, రామచంద్రి ఉన్నారు.

ధారూరు మండలంలో ఇంటింటి ప్రచారం

ధారూరు, నవంబరు 11: బీఆర్ఎస్ పార్టీ చేపట్టిన పథకాలతో ప్రజలకు ఎంతో లబ్ధి చేకూరుతున్నాయని బీఆర్ఎస్ పార్టీ నాయకులు తెలిపారు. శనివారం ధారూరు మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో నిర్వహించిన ఇంటింటి ఎన్నికల ప్రచారంలో భాగంగా వికారాబాద్ బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మెతుకు ఆనంద్‌కు మద్దతుగా ధారూరు మండల నాయకులు ప్రచారం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వికారాబాద్ నియోజకవర్గంలోని మండల అభివృద్ధికి మెతుకు ఆనంద్ ఎంతో కృషి చేశారన్నారు. మెతుకు ఆనంద్‌ను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

IN THE COURT OF THE IIND ADDL JUNIOR CIVIL JUDGE AT MAHABUBNAGAR
E.P.No. 29 OF 2020
Between:
Margadarsi Chit Fund Pvt.Ltd., Mahabubnagar Branch. ...Petitioner/DHR
And
M. Naresh Kumar and Others.
To ...Respondents/JDRs
1)P.Khasim S/o P.Mahaboob Saheb Occ: Govt.Teacher, O/o Primary School, Gumudala Village, R/o H.No.11-39, Gaffar Compound, Anantha Reddy Colony, Parigi (Vg) and Mandal. Vikarabad District. (JDR.No.3)
2) P.Narsimulu S/o P.Venkataiah Occ: Govt. Teacher, R/o H.No.10-10, Siddanthi Colony, Parigi (Vg) and Mandal, Vikarabad District. (JDR.No.5)
WHEREAS The Petitioner has filed above E.P. against you and others for Recovery of Decreetal amount. The said E.P. stands posted on **07-12-2023** for your appearance. You are hereby directed to appear before the above Court by **10:30 AM,** on the said date in person or through advocate, otherwise the matter will be decided on the material available on records.
// BY ORDER OF THE IIND ADDL JUNIOR CIVIL JUDGE AT MAHABUBNAGAR //
Date: 10-11-2023
Counsel for Petitioner
K. PRATAP KUMAR B.Com., LL.B., Advocate
Krishna Nivas, H.No.1-4-130/A/7/B, Kamalanehru Colony, Bayamma Thota, Mahabubnagar . Cell No.9848069541

బీఆర్ఎస్‌తోనే ఘనమైన అభివృద్ధి

ధారూరు, నవంబర్ 11: బీఆర్ఎస్‌తోనే ఘనమైన అభివృద్ధి జరుగుతుందని, కార్యకర్తలే పార్టీ బలమని బీఆర్ఎస్ పార్టీ ధారూరు మండల అధ్యక్షుడు రాజునాయక్, మండల మాజీ అధ్యక్షుడు వేణుగోపాల్‌రెడ్డి పేర్కొన్నారు. శనివారం ధారూరు మండల పరిధిలోని చింతకుంట గ్రామానికి చెందిన కాంగ్రెస్, బీజేపీలకు చెందిన యువకులు 25మంది బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రాజునాయక్, మండల మాజీ అధ్యక్షుడు వేణుగోపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో పార్టీలో చేరారు. వీరికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు రాజునాయక్, వేణుగోపాల్‌రెడ్డి, నాయకులు ప్రభాకర్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, శేఖర్‌గౌడ్, పెంటారెడ్డి, పార్టీ నాయకులు, యువకులు ఉన్నారు.

బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రాజునాయక్, మండల మాజీ అధ్యక్షుడు వేణుగోపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో పార్టీలో చేరిన కాంగ్రెస్, బీజేపీ యువకులు